ఐసిఎస్ఆర్ ప్రాజెక్టుకు పొలుమాటి ఎంపిక

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల తెలుగు శాఖాధిపతి డాక్టర్ పోలుమాటి అన్నవరం న్యూఢిల్లీలోని ఐసిఎస్ఎస్ఆర్ రీసెర్చ్ ప్రాజెక్టుకు ఎంపికయ్యారు. అంతర్జాతీయ స్థాయి కలిగిన ఈ సంస్థ ఎంపిక చేయడం, పరిశోధన చేయడం చాలా సంతోషాన్ని ఇచ్చిందని డాక్టర్ పొలుమాటి హర్షం వ్యక్తం చేశారు. సమాజంలోని అసమానతలను తొలగించే దిశగా తమ పరిశోధన ఉంటుందన్నారు. సమకాలీన తెలుగు దళిత సాహిత్యం-విమర్శనాత్మక అధ్యయనం అనే అంశాన్ని ఎంచుకున్నట్టు ఆయన తెలిపారు. ప్రిన్సిపల్ డాక్టర్ రామచంద్ర మాట్లాడుతూ పొలుమాటి గత సంవత్సరమే రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును పొందారని, ఇప్పటికే ఆరు పరిశోధన గ్రంథాల్ని ప్రచురించారని, ఈ సంవత్సరంలో మూడు పుస్తకాలను రచించారని తెలిపారు.

నిలిచి పోయిన ట్రాఫిక్ చలాన్స్

- 4 నెలలుగా చలాన్స్ నిల్..
- కొత్త యాప్ ఎప్పుడొస్తుందో..
- విడుదలపై స్పష్టత కరువు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

ట్రాఫిక్ ఈ చలాన్‌ల ప్రక్రియ నిలిచిపోయింది. కొత్త యాప్ ఎప్పుడొస్తుదో తెలియని పరిస్థితి నెలకొంది. అప్పటి వరకూ ట్రాఫిక్ ఉల్లంఘనులకు కళ్లెం వేసెదెలా అనే ప్రశ్న పోలీసు శాఖలోని ట్రాఫిక్ విభాగంలో తలెత్తుతోంది. రాష్ట్ర ప్రభుత్వం పాత యాప్ రద్దు చేసి నాలుగు నెలలు దాటింది. ట్రాఫిక్ ఈ చలానాలు వేసే యాప్ దుర్వినియోగం కావడం.. రూ.కోట్ల కుంభకోణం జరగడంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ యాప్‌ను ఆపేసింది. ప్రత్యామ్నాయం చూడకుండా యాప్ నిలిపేయడంతో ఈ చలానాల ద్వారా పోలీసు శాఖకు రావాల్సిన రూ.లక్షలాది ఆదాయానికి గండిపడింది. మరోవైపు ట్రాఫిక్ ఉల్లంఘనులు యథేచ్ఛగా వాహనాలను వినియోగించడటంతో రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ ఇబ్బందులు పరిపాటిగా మారాయి. జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరం, పలు పట్టణ కేంద్రాల్లో ఈ ఏడాది అగస్టు వరకూ ట్రాఫిక్ పోలీసులు విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు. ప్రతిరోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో ట్రాఫిక్ పోలీసులు ప్రధాన వీధుల్లో ఉల్లంఘనులను గుర్తించి కేసులు రాస్తుండేవారు. ప్రస్తుతం యాప్ అందుబాటులో లేకపోవటంతో పోలీసులు ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంది. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తున్న వారి ఫొటోలను తీసి భద్రపరుస్తున్నారు. కొత్త యాప్ అందుబాటులోకి రాగానే అప్‌లోడ్ చేసి చలాన్లు విధించే అవకాశం లేకపోలేదు. జిల్లాలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వాహన చోదకులకు విధించే అపరాధ రుసుం ద్వారా ఏడాదికి రూ.1.20 కోట్ల మేర ఆదాయం పోలీసుశాఖకు వస్తుంది. ఈ ఏడాది జనవరి నుంచి అగస్టు-31 వరకు 58,962 కేసులు నమోదు కాగా రూ.92.01 లక్షలు అపరాధ రుసుము వసూలు చేశారు. సెప్టెంబరు నుంచి ఇప్పటి వరకు ఎలాంటి కేసులు నమోదు కాకపోవడంతో ఈ చలానా కింద గడిచిన నాలుగు నెలల్లో దాదాపు రూ.50 లక్షల మేర ఆదాయం పోలీసు శాఖ కోల్పోయినట్లు గణాంకాలు చెబుతున్నాయి. ఉభయ గోదావరి జిల్లాలో రాజమహేంద్రవరం వాణిజ్యం కేంద్రం కావడంతో రోజు రోజుకీ పట్టణ జనాభా పెరుగుతోంది. ఇతర ప్రాంతాల నుంచి వివిధ వస్తువులు కొనుగోలు, విధుల నిమిత్తం వచ్చే వారి సంఖ్య కూడా వేలల్లో ఉంటోంది. ప్రస్తుత అవసరాల రీత్యా వాహన వినియోగం పరిపాటిగా మారింది. కావున ద్విచక్ర వాహనాలు, కార్లు సంఖ్య గణనీయంగా పెరిగింది. మరోవైపు రహదారులు విస్తరించకుండా డివైడర్లు ఏర్పాటు చేయడం, కొన్నిసార్లు మైనర్లు సైతం వాహనాలను వినియోగించడం వంటి కారణాలతో రోడ్డు ప్రమాదాలు నిత్యకృత్యంగా మారాయి. బస్ కాంప్లెక్స్, దానవాయిపేట, రైల్వే స్టేషన్ ఏరియా, దేవీచౌక్ తదితర ముఖ్య ప్రాంతాల్లో తరచూ ట్రాఫిక్ స్తంభించిపోతోంది. ఈ పరిస్థితిని చక్కదిద్దాలని ప్రజలు, వాహన చోదకులు విజ్ఞప్తి చేస్తున్నారు.

రాజమహేంద్రవరం దేవీ చౌక్‌లో ట్రాఫిక్

ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి

ప్రతిఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు తప్పని సరిగా పాటించాలి. లేదంటే చట్టారీత్యా చర్యలు తప్పవు. నగరంలో ట్రాఫిక్ రద్దీ ఉన్న ప్రాంతాలను గుర్తించాము. ఆయా ప్రాంతాల్లో ట్రాఫిక్ క్రమబద్ధీకరించేందుకు ఎప్పటికపుడు చర్యలు తీసుకుంటున్నాము. సిబ్బందిని అక్కడ కేటాయించాము.

- ఎం.వెంకటేశ్వర్లు, డిఎస్‌పి, ట్రాఫిక్.

వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్

రైతు బాగుంటే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందన్న ఆలోచనతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వ్యవసాయ రంగంలో విప్లవాత్మమైన మార్పులను తీసుకు వచ్చారని రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కొవ్వూరు డాక్టర్ వైఎస్ఆర్ హెచ్‌యు ఉద్యాన పరిశోధన స్థానంలో అరటి పరిశోధనా కేంద్రంలో అరటి సవత్సరం 2023-24 ముగింపు కార్యక్రమంలో మంత్రి గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ దేశీయంగా 42 సంస్థల్లో అరటి రకాలపై శిక్షణ ఇస్తున్నారని చెప్పారు. అరటి సాగులో మరింత మెరుగైన ఉత్పత్తికి అయ్యే దిశలో ఐసిఆర్ ద్వారా అవగాహన ఒప్పదం చేసుకున్నట్టు తెలిపారు. దశలవారీగా అరటి పండ్ల రకాలపై విస్తత అవగాహన కార్యక్రమాలు నిర్వహించినట్టు తెలిపారు. 2023-24 అరటి సాగు ప్రోత్సాహ సంవత్సరంగా నిర్ణయించారన్నారు. అరటి పండు, ఆకులు, కాండము, పిలకలు అన్నీ ఎంతో ఉపయోగ పడతాయన్నారు. రైతుల పక్షాన బీమా పథకం వాయిదా చెల్లించడం ద్వారా, కేంద్రం అమలు చేస్తున్న ఫసల్ బీమా పథకం నియమ నిబంధనలు కాదని, రైతుల పక్షాన నిలబడే దిశలో రాష్ట్రంలో అన్ని పంటలకు కూడా బీమా పథకాన్ని ప్రవేశపెట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీసుకున్న నిర్ణయం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. నేడు కేంద్రం కూడా దిగివచ్చి ఫసల్ బీమా పథకంలో రాష్ట్రంలో అమలు చేస్తున్న విధానం ప్రకారం మార్పులు చేసినట్లు మంత్రి తెలిపారు. హార్టికల్చర్ యూనివర్సిటీ విసి డాక్టర్ టి.జానకిరామ్ సేవలను గుర్తించి మరో ఏడాది పొడిగించామన్నారు. భూమి సారవంతాన్ని బట్టి అందుకు సంబంధించిన పంటలు వేసే దిశగా సాయిల్ టెస్టింగుకు అధిక ప్రాధాన్యతని ఇస్తున్నామన్నారు. రైతు సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రతి గ్రామంలో ఆర్‌బికెలు ఏర్పాటు చేసి రైతు ఇంటి వద్దకే నాణ్యమైన ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు అందిస్తున్నట్టు చెప్పారు. పంటల ఉత్పత్తులను నిలువ ఉంచుకుని, మంచి ధర వచ్చినప్పుడు రైతులు మార్కెట్లో విక్రయించుకునే సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పించిందన్నారు. ప్రకృతి విపత్తులతో నష్టపోయిన రైతాంగానికి అదే సీజన్‌లో పంట నష్ట పరిహారాన్ని ప్రభుత్వం అందిస్తోందన్నారు.

విసి జానకిరామ్ మాట్లాడుతూ అరటి సాగులో సేంద్రియ విధానంలో రైతులను ప్రోత్సహిస్తున్నామన్నారు. రైతులకు టిష్యూ కల్చర్ అరటి మొక్కలను 13 లక్షలకు పైగా అందించామన్నారు. గణనీయమైన దిగుబడి సాధించే దిశగా డ్రోన్స్ వినియోగంపై క్షేత్ర స్థాయిలో రైతులకు అవహగాన కల్పించామన్నారు. 130 దేశాల్లో అరటి సాగు ఉందని, 150 మిలియన్ టన్నుల అరటి పండ్లు, కూర రకాల ఉత్పత్తులు జరుగుతున్నాయన్నారు. అరటి విస్తీర్ణం గణనీయంగా పెరిగిందన్నారు. జిల్లా అగ్రి బోర్డు చైర్మన్ బూరుగుపూడి సుబ్బారావు, పలువురు శాస్త్రవేత్తలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బి.రామానందం, డాక్టర్ ఎ.పద్మావతమ్మ, డాక్టర్ ఎం.మాధవి, డాక్టర్ ఎల్.నారం నాయుడు, డాక్టర్ ఇ.కరుణశ్రీ, రిజిస్ట్రార్ డాక్టర్ బి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి గోవర్ధన్ రెడ్డి

మున్సిపాలిటీలో క్రిస్మస్ వేడుకలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నగర ప్రజలు క్రిస్మస్ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కమిషనర్ కె.దినేష్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం నగరపాలక సంస్థ కార్యాలయములో సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరపాలక సంస్థలో క్రిస్మస్ వేడుకలు నిర్వహించడం ఇదే ప్రథమమని, ఈ సంప్రదాయాన్ని కొనసాగించాలని సిబ్బందిని కోరారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల సిబ్బందిలో సహృద్భావ వాతావరణం ఏర్పడుతుందన్నారు. సూపరింటెండెంట్ ఎ.జయశ్రీ మాట్లాడుతూ యేసు ప్రభువు జననం గురించి, బైబిల్ వ్యాక్యాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కమిషనర్

ఘనంగా వినియోగదారుల వారోత్సవాలు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

ప్రభుత్వ ఆర్ట్స్ డిగ్రీ కళాశాలలో శనివారం జాతీయ వినియోగదారుల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. వారోత్సవాలలో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన, వక్తత్వం, చిత్రలేఖనం పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. కన్స్యూమర్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులు, అధ్యాపకులచే వినియోగదారులకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో వినియోగదారు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సీనియర్ సివిల్ జడ్జి ప్రత్యూష కుమారి వినియోగదారు పరిరక్షణ చట్టం-2019 గురించి అవగాహన కలిగించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామచంద్రరావు, వాణిజ్య శాస్త్ర విభాగాధిపతి పివివి.సత్యనారాయణ, కన్స్యూమర్ క్లబ్ కో ఆర్డినేటర్ శ్రీరామ్ పవన్, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఉద్యోగుల 'ఆవేదన దీక్ష'

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

సమగ్ర శిక్ష ఉద్యోగులు డిఇఒ కార్యాలయం వద్ద శనివారం ఆవేదన దీక్ష నిర్వహించారు. తమను విద్యాశాఖలోకి విలీనం చేసి, వెంటనే రెగ్యులర్ చేయాలని, ఔట్ సోర్సింగ్ సిబ్బందిని కాంట్రాక్ట్ పద్ధతిలోకి మార్చి మినిమం టైమ్ స్కేల్ అమలు చేసి, వేతనాలు పెంచాలని, ప్రతి నెలా ఒకటో తేదీనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. జిల్లాలో 19 మండలాల నుంచి సుమారు 300 మంది ఉద్యోగులు ఈ సమ్మెలో పాల్గొన్నారు. విద్యాశాఖ కార్యాలయం నుంచి ర్యాలీగా బయల్దేరి కోటగుమ్మం సెంటర్‌లో వైఎస్.రాజశేఖరరెడ్డి, గోకవరం బస్టాండ్ వద్ద అంబేద్కర్ విగ్రహాలకు వినతి పత్రాలను అందించారు. కోటగుమ్మం సెంటర్ నుంచి పుష్కర్‌ఘాట్, మున్సిపల్ కార్యాలయం, గోకవరం బస్టాండ్, సబ్ కలెక్టర్ కార్యాలయం మీదుగా ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద మానవహారం నిర్వహించారు. కళ్లకు నల్ల రిబ్బన్లు కట్టుకుని నినాదాలు చేశారు. జెఎసి నాయకుడు ఎం.రఘునాథ్, డివి.కృష్ణంరాజు, ఎ.వెంకట్, ఎం.మిరపరాజు, ఆర్.వెంకట్రావు, కె.చంద్రకుమార్, ఎ.వీరపండు, జి.బాలకృష్ణ ప్రసాద్ పాల్గొన్నారు. సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద నిరసన దీక్షల్లో ఉన్న అంగన్వాడీలకు ఉద్యోగులు మద్దతు తెలిపారు. ఉద్యోగుల దీక్షా శిబిరాన్ని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్.రవిబాబు నగర శాఖ అధ్యక్షుడు గోపి అప్పారావు, కోశాధికారి ఎస్.తేజ, విజయ్ కుమార్ సందర్శించారు. వారికి మద్దతు తెలిపారు. రవిబాబు మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగులకు మినిమం టైమ్ స్కేల్ ఇవ్వాలని, ప్రతి నెలా ఒకటో తారీఖున జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు యుటిఎఫ్ అండగా ఉంటుందని చెప్పారు. యుటిఎఫ్ తరపున రూ.35 వేలను విరాళంగా అందజేశారు. డి.సుహాసిని, బాల బాలాజీ పాల్గొన్నారు.

దీక్షా శిబిరంలో మాట్లాడుతున్న యుటిఎఫ్ నాయకులు

12వ రోజు అంగన్‌వాడీల నిరసన దీక్షలు

అంగన్‌వాడీల సమ్మె శనివారం 12వ రోజుకు చేరింది. జిల్లావ్యాప్తంగా నిరసన దీక్షలు చేపట్టారు. పలుచోట్ల వంటా వార్పు నిర్వహించారు.

ప్రజాశక్తి - యంత్రాంగం

రాజమహేంద్రవరం సబ్ కలెక్టరేట్ వద్ద అంగన్‌వాడీలు ఒంటి కాలిపై నిలబడి, ఆకులు తింటూ నిరసన తెలిపారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి.రాజులోవ, వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాజమండ్రి ప్రాజెక్టు అధ్యక్ష, కార్యదర్శులు కె.శారద, సునీత మాట్లాడారు. ప్రభుత్వం ఇప్పటికైనా అంగన్వాడీలతో చర్చించి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని, లేని పక్షంలో క్రిస్మస్ అనంతరం ఉద్యమం తీవ్ర రూపం దాలుస్తుందని హెచ్చరించారు.

ఉండ్రాజవరం తహశీల్దారు కార్యాలయం వద్ద సమ్మె శిబిరంలో వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు. టిడిపి మండల అధ్యక్షుడు సింహాద్రి రామకృష్ణ, చివటం ఎంపిటిసి వేముల వెంకట సత్యనారాయణ అంగన్‌వాడీలకు మద్దతు తెలిపారు.

గోపాలపురం ఎంపిడిఒ కార్యాలయం వద్ద సిఐటియు మండల అధ్యక్షురాలు రామలక్ష్మి మాట్లాడారు.

చాగల్లు తహశీల్దార్ కార్యాలయం వద్ద శిబిరంలో పి.విజయ్ కుమారి, కె.లక్ష్మి మాట్లాడారు. కె.దమయంతి, ఎ.శ్రీదేవి, ఎస్.అరుణ కుమారి పాల్గొన్నారు.

గోకవర తహశీల్దారు కార్యాలయం వద్ద సమ్మెకు టిడిపి నాయకులు పాలూరి బోసు బాబు, గునిపే భరత్, పోసిన ప్రసాద్ అంగన్‌వాడీలకు మద్దతు తెలిపారు. వారికి వంటా వార్పునకు సంబంధించిన నిత్యావసర సరుకులను అందించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం సీనియర్ నాయకులు ఆచంట రాజు, కొంగరపు రాజు, చీకట్ల రాజు, రాపాక వీరబాబు, ఇజ్జిన బుజ్జి, జక్కుల చిన్ని పాల్గొన్నారు.

కొవ్వూరు రూరల్ ఆర్‌డిఒ కార్యాలయం శిబిరం వద్ద చెవిలో పువ్వులు పెట్టుకుని నిరసన తెలపారు. మా చెవిలో పువ్వులు పెట్టొద్దు.. అయ్యా జగన్మోహన్ రెడ్డి గారు మీరు ఇచ్చిన హామీని అమలు చేయండి.. మీరు పెంచిన ధరలు లెక్కేసి మాకు వేతనాలు పెంచండి.. అంటూ శిబిరంలో పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు ఎం.సుందర బాబు, వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు సిహెచ్.మాణిక్యాంబ మాట్లాడారు. సమ్మెకు కొవ్వూరు ఐసిడిఎస్ ప్రాజెక్టు అధ్యక్షులు సిహెచ్‌విఎల్.పుష్పావతి, బి.పద్మావతి, ఎస్.ఉష, సిహెచ్.భవాని, డి.అమరావతి, బి.వసంత, ఎ.నరసమాంబ, ఎన్.శాంతకుమారి, వి.శ్రీదేవి, ఎన్.వెంకాయమ్మ, వి.మధురవల్లి పాల్గొన్నారు.

పెరవలి మండల పరిషత్ కార్యాలయం వద్ద వంటా వార్పు కార్యక్రమం నిర్వహించారు. సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు గంటి కృష్ణ మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు కార్యదర్శి కె.కృష్ణవేణి, సహాయ కార్యదర్శి బి.నాగవేణి, సెక్టార్ లీడర్స్ సిహెచ్.విశాలి, వి.నిర్మల, కన్యాకుమారి, ఎస్.రాణి, ఎన్.శాంత కుమారి, బి.రామలక్ష్మి, పి.లక్ష్మీదుర్గ పాల్గొన్నారు.

సీతానగరం బస్టాండ్ సెంటర్‌లో మానవహారం నిర్వహించారు. సమ్మెకు సిపిఐ ఎంఎల్ నాయకులు పలివెల వీరబాబు మద్దతు తెలిపారు. సూపర్వైజర్ సుబ్బలక్ష్మి, మండల అధ్యక్షురాలు సిహెచ్ సువర్ణ, సెక్టార్ లీడర్లు సుభాషిణి, ఉమాదేవి, ప్రశాంతి, వెంకట లక్ష్మి, వెంకటేశ్వరి పాల్గొన్నారు.

దేవరపల్లిలో అంగన్‌వాడీల సమ్మె శిబిరాన్ని గోపాలపురం ఎంఎల్ఎ తలారి వెంకట్రావు సందర్శించి మాట్లాడారు. వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఎంపిపి కెవిపి.దుర్గారావు మాట్లాడారు. యూనియన్ నాయకులు టివి.లక్ష్మి, సిఐటియు మండల కార్యదర్శి ఎస్.భగత్, యూనియన్ నాయకులు ఎ.పద్మకామేశ్వరి, కొమ్మిరెడ్డి బలుసు కుమారి, టి.సంధ్య, కె.కుమారి పాల్గొన్నారు.

కొవ్వూరులో చెవిలో పూలతో నిరసన

సీతానగరంలో మానవహారం..

గోకవరంలో వంటా వార్పు..

రాజమహేంద్రవరంలో ఆకులు తింటూ నిరసన

చట్టాలపై అవగాహన అవసరం

ప్రజాశక్తి-గోపాలపురం

ప్రతి ఒక్కరు చట్టాల పైన అవగాహన కలిగి ఉండాలని న్యాయవాదులు జానపాటి చంద్రశేఖర్, పి.తారాకుమారి అన్నారు. శనివారం మండలంలోని కరగపాడు పంచాయతీ వద్ద న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కోర్టు ఉత్తర్వుల మేరకు మండల లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో ప్రజలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. లోక్ అదాలత్ ద్వారా అందించే ఉచిత న్యాయ సలహా సేవ సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పెండింగ్ కేసులపై లోక్ అదాలత్ ద్వారా రాజీ పడవచ్చునని వారు తెలిపారు.

కార్టూ'నిజం'



ప్రమాణాలతో కూడిన విద్యనందించాలి

ప్రజాశక్తి-గోపాలపురం

సాంకేతిక ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలని డివైఇఒ ఎం.రామన్న దొర ఉపాధ్యాయులకు సూచించారు. మండలంలోని రాజంపాలెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆయన ప్యానల్ సభ్యులతో కలిసి వార్షిక తనిఖీ నిర్వహించారు. విద్యా ప్రమాణాలను వారు పరీక్షించారు. హైస్కూల్ లో చదువుతున్న 743 మంది విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. చదువులో శక్తి సామర్థ్యం, పరిజ్ఞానాలను పరీక్షించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులకు సాంకేత పరిజ్ఞానం, నాణ్యత ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలని విద్యార్థుల భవిష్యత్తుకు అవసరమయ్యే విద్యను ఉపాధ్యాయులు అందించాలని సూచించారు. అనంతరం నాడు-నేడు నిధులతో 9 అదనపు తరగతి గదులు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం డి.సంపూర్ణ స్వరాజ్యం, ప్యానల్ సభ్యులు రాఘవన్, శాస్త్రి, నారాయణరావు, దుర్గారావు, రత్నరాజు, విశ్వనాథం, యామిని వసుంధర, సిసి ఫణి, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

యువగళంతో వైసిపికి వణుకు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ యువగళం పాదయాత్ర విజయవంతం కావడంతో తాడేపల్లి ప్యాలెస్‌కు వణుకు పుట్టిందని టిడిపి రాజమహేంద్రవరం పార్లమెంట్ అధ్యక్షుడు కెఎస్.జవహర్ అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. లోకేష్ పాదయాత్రలో అన్ని వర్గాలనూ కలుసుకుని వారి సమస్యలపై రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత కార్యాచరణ చేయడానికి సిద్ధం చేశారన్నారు. లోకేష్ కుప్పంలో చేపట్టిన పాదయాత్ర విశాఖపట్నంలో ముగిసిందని, అక్కడ నిర్వహించిన భారీ బహిరంగ సభకు సుమారు 6 లక్షల మంది వరకు వచ్చారని తెలిపారు. రాష్ట్రంలో సాగిస్తున్న విధ్వంకర పాలన, నాశనమవుతున్న వ్యవస్థలతో ప్రజలకు తీవ్ర నష్టం వాటిల్లుతోందన్నారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా పాలన సాగించడం ఒక టిడిపికే సాధ్యమవుతుందన్నారు. తాడేపల్లి ప్యాలెస్ నుంచి వచ్చిన డైరెక్షన్‌తో మంత్రి అంబటి రాంబాబు, మాజీ మంత్రి పేర్ని నాని ఇష్టమొచ్చినట్టు యువగళం పాదయాత్రపై విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యంలో పాదయాత్ర చేయడం, ప్రజల సమస్యలు తెలుసుకోవడం నాయకుల హక్కు అన్నారు. రాజకీయాల్లో సిద్ధాంతపరంగా విమర్శలు చేయాలే తప్ప వ్యక్తిగతంగా స్పందించడం దారుణమన్నారు. పాదయాత్ర ఫ్లాప్ అంటూ వారు మాట్లాడుతున్నారంటే దానికి ప్రజల నుంచి వచ్చిన స్పందన ఏంటో అర్థమవుతోందన్నారు. ఈ సమావేశంలో పార్టీ నాయకులు బూరుగుపల్లి వీర్రాఘవులు, కుచిపూడి శ్రీనివాస్, సిద్ధిన రాధాకృష్ణ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కెఎస్.జవహర్

దుస్తులు పంపిణీ చేస్తున కమిషనర్

పాత సామగ్రిని అందించాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

నగర పాలకసంస్థ నిర్వహించే రీయూజ్ రిపేర్ రీసైకిల్ (ఆర్ఆర్ఆర్) సెంటర్లకు పాత సామగ్రిని, దుస్తులు, పుస్తకాలు అందించాలని కమిషనర్ కె.దినేష్‌కుమార్ పిలుపునిచ్చారు. శనివారం నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ఆర్ఆర్ఆర్ సెంటర్ల ద్వారా సేకరించిన దుస్తులు, ఇతర సామగ్రి పేద ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలు తమ వద్దనున్న దుస్తులు, పాత పుస్తకాలు, పాత చెప్పులు, పాత బొమ్మలు అందించాలని కోరారు. వాటిని బాగు చేసి పేదలకు అందిస్తామన్నారు.

నేరాలు ఘోరాలు

వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి-ముమ్మిడివరం

కుటుంబ కలహాలతో నేపథ్యంలో వివాహిత ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలో అయినాపురం గ్రామంలో జరిగింది. దీనికి సంబంధించి ట్రైనీ డిఎస్‌పి విష్ణు స్వరూప తెలిపిన వివరాల ఇవి.. ప్రకారం గంధం రత్నం(30)కి వీర వెంకట సత్యనారాయణతో 11 ఏళ్ల క్రితం వివాహమైంది. వీరికి పాప, బాబు ఉన్నారు. భర్త నిత్యం వేధింపులకు గురి చేస్తుండటం తో శనివారం ఉదయం రత్నం ఇంట్లో ఉరేసుకుని మతి చెంది ఉండటాన్ని గుర్తించారు. దీనిపై మతురాలి తమ్ముడు ఫిర్యాదు మేరకు ట్రైనీ డీఎస్పీ పర్యవేక్షణలో ఎస్‌ఐ శివ ప్రసాద్ కేసు నమోదు చేశారు. మత దేహాన్ని శవ పంచనామా నిమిత్తం ముమ్మిడివరం సామాజిక ఆస్పత్రికి తరలించి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పాము కాటుతో రైతు మృతి

ప్రజాశక్తి-కాట్రేనికోన

రైతు దినోత్సవం రోజున పాము కాటుతో కౌలు రైతు మృతి చెందటంతో విషాద ఛాయలు అ్నముకున్నాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. కాట్రేనికోన మండల పరిధిలోని చెయ్యేరులో కౌలు రైతు మట్టపర్తి సత్యనారయణ పాముకాటుతో మతి చెందారు. ముమ్మిడివరం మండల పరిధిలోని మల్లాయిపాలెంకు చెందిన కౌలురైతు సత్యనారయణ వరి నారుమడి వేస్తుండగా పాము కాటువేసింది. అతనిని చికిత్స నిమిత్తం అమలాపురం ప్రభుత్వ ఆస్పత్రికి.అక్కడినుంచి మెరుగైన చికిత్స నిమిత్తం కొత్తపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు అతనిని పరీక్షించిన వైద్యులు మతి చెందినట్లు నిర్ధారించారు. మతునికి భార్య ముగ్గురు పిల్లలు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

యతి రెస్టారెంట్‌పై ఆకస్మిక దాడి

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

స్థానిక రైల్వేస్టేషన్ ఎదురుగా గల యతి రెస్టారెంట్‌పై శనివారం విజిలెన్స్ అధికారులు, ఫుడ్ సేఫ్టీ అధికారులు, లీగల్ మెట్రాలజి అధికారులు, రెవెన్యూ అధికారులు ఆకస్మిక దాడులు నిర్వహించిచారు. ఈ తనిఖీల్లో నిల్వ ఉంచిన ఆహార పదార్థాలకు సంబంధించి ఒక కేసు, అనుమతి లేని వెయిట్ (కాటా) మిషన్ ఉపయోగించడంపై ఒక కేసు, యతి రెస్టారెంట్‌కి బదులు సిరి ఫుడ్స్ పేరుతో సర్టిఫికేట్ కలిగి ఉన్నందుకు ఒక కేసు మొత్తం మూడు కేసులు నమోదు చేశారు. రెస్టారెంట్ నుంచి చికెన్ ధమ్ బిర్యానీ మరియు మిర్చి పౌడర్ యొక్క నమూనాలను విశ్లేషణ కోసం నాచారంలోని ఫుడ్ లాబొరేటరీకి పంపారు.

లారీ దూసుకెళ్లి ఇద్దరు మృతి

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని జెడ్.రాగంపేట జాతీయ రహదారిపై శనివారం తెల్లవారుజామున లారీ అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న చిన్న కాలంలోకి దూసుకెళ్లిన ప్రమాదంలో లారీ క్యాబిన్లో ఇరుక్కుపోయి ఇద్దరు మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెం మండలం పెంటపాడు గ్రామం చెందిన లచ్చిరెడ్డి రాంబాబు(51) రేపల్లి గంగాధర్(37) చేపల లోడుతో విశాఖపట్నం వెళతుండగా జగ్గంపేట శివారు వచ్చేసరికి లారీ అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న కాలువలోకి దూసుకుపోయింది. దీంతో వెనకనున్న చేపల లోడు క్యాబెన్‌లోకూ దూసుకొచ్చింది. దీంతో వారిద్దరూ క్యాబెన్‌లో ఇరుక్కుని మృతి చెందారు. మృతదేహాలను వెలికితీసి పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

చోరీ సొత్తు స్వాధీనం

నలుగురు అరెస్ట్

ప్రజాశక్తి - కడియం

మండలంలోని మురమండలో జరిగిన ట్రాక్టర్ చోరీ కేసులో నలుగురు ముద్దాయిలను అరెస్టు చేసి వారి వద్ద నుంచి కొంతమేర చోరీ సొత్తును స్వాధీనపరచుకున్నట్లు కడియం ఎస్‌ఐ మహమ్మద్ హస్పక్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించి ఎస్‌ఐ వివరాలను వెల్లడించారు. గత నెల 4న మురమండ గ్రామంలో గన్ని రామారావు తన కౌలు పొలం వద్ద ఉంచిన ట్రాక్టర్‌ను గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించిపోయారని ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. దీనిపై నిఘా పెట్టగా ఈనెల 22న మురమండలో అనుమానస్పదంగా సంచరిస్తున్న పోతంశెట్టి విజయరెడ్డి, పోతంశెట్టి సూర్య భాస్కర్ రెడ్డి, పోతంశెట్టి సాయిరామరెడ్డి, పోసి శేఖర్ లను అదుపులోకి తీసుకుని విచారణ చేయగా ట్రాక్టర్ను తామే దొంగిలించినట్లు నేరం ఒప్పుకున్నారని తెలిపారు. ఈ నేరంతోపాటు ఆగస్టు 31న కుతుకులూరు గ్రామానికి చెందిన మరొక ట్రాక్టర్ను, పెనుమత్ర మండలం జుట్టుగ గ్రామంలో ట్రక్కుతో ఉన్న మరో ట్రాక్టర్ను దొంగిలించినట్లు ముద్దాయి ఒప్పుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. అలాగే గత నెలలో లొల్ల, కేశవరం, చిన ద్వారపూడి గ్రామాల్లో గల పొలాల కల్లాల వద్ద ఉంచిన 50 ధాన్యం బస్తాలను దొంగిలించి వాటిని ఓ రైస్ మిల్లులో అమ్మినట్లు, అలాగే అదే నెలలో అనపర్తి మండలం అత్తమూరులో రోడ్డు ప్రక్కన ఉంచిన మూడు ట్రాక్టర్ ఐరన్ వీల్స్ ను దొంగిలించినట్లు ముద్దాయిలు తెలిపారని, దొంగలించిన వీటిలో రెండు ట్రాక్టర్ ట్రక్కులను 40 వేలు, 46 వేలకు పాత ఇనుప సామాను వ్యాపారికి విక్రయించినట్లు ముద్దాయిలు తెలిపారని, వాటిలో రెండు ట్రాక్టర్లను, ఐరన్ వీల్స్ ను, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనపరచుకుని నలుగురు ముద్దాయిలపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఈ కేసును చాకచక్యంగా దర్యాప్తు చేసిన సిఐ తిలక్, ఎస్‌ఐ మహమ్మద్ హస్పక్, కడియం పోలీస్ స్టేషన్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు.

ఎస్‌ఇబి అధికారుల దాడులు

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలో పలుచోట్ల ఎస్‌ఇబి అధికారులు దాడులు నిర్వహించారు. ఇద్దరు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్‌ఇబి సిఐ డి.సుధా తెలిపారు. శనివారం ఎస్‌ఇబి సిఐ తెలిపిన వివరాలు.. ప్రకారం మండలంలోని గోపవరం గ్రామంలో దాడులు నిర్వహించగా బొర్ర గోపాలకృష్ణ 12 మద్యం సీసాలు కలిగి ఉండడం చేత అరెస్ట్ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా రాజంపాలెం గ్రామంలో దాడులు నిర్వహించగా వనమా బంగారు రాజు అను వ్యక్తి 6 లీటర్ల నాటుసార కలిగి ఉండడం చేత అరెస్టు చేసి ఇద్దరు వ్యక్తులను రిమాండ్‌కు తరలించినట్లు అమె తెలిపారు.

కుడి ఎడమైతే.. కలిసిసొచ్చేనా...

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం ప్రతినిధి

'కుడి ఎడమైతే పొరపాటు లేదోయ్ అన్నాడు ఓ సినీ కవి' అయితే ఇది వర్తమాన రాజకీయాలలో ఏ మాత్రం ఫలితాలను ఇస్తుందో వేచిచూడాల్సి వస్తుంది. కేవలం కొద్ది నెలల వ్యవధిలో సార్వత్రిక ఎన్నికలు దగ్గర పడుతున్న వేళ అధికార వైసిపి, ప్రతిపక్ష తేదేపా అధినేతలు వ్యూహ, ప్రతి వ్యూహాలను మరింత ముమ్మరం చేశారు. ఈ నేపథ్యంలోనే అధికార పార్టీలో అధినేత ఇప్పటికే సీట్ల పంపిణీపై ఓ క్లారిటీ ఇచ్చేశారు. ఉమ్మడి జిల్లాలోని 19 అసెంబ్లీ స్థానాల్లో 8 నియోజక వర్గాల్లో సిట్టింగ్‌లకు స్థానచలనం తప్పదని తెలుస్తోంది. ఈ జాబితాలో మంత్రులు సైతం ఉండటం గమనార్హం. అయితే పి. గన్నవరం ఎంఎల్‌ఎ ఇప్పటికే తన అనుచరుల ద్వారా నిర సన గళం విన్పిస్తున్నారు. మిగిలిన వారి పరిస్థి తి నివురు గప్పిన నిప్పులా మారింది. ఆశా వహులు ఆశల పై సైతం నీళ్ల చల్లటంతో రాజ కీయం మరింత వేడెక్కింది. అయితే సొంత నియోజక వర్గంలో పనిచేయని ఎంఎల్‌ఎలు మరో నియోజక వర్గంలో ఏ మేరకు ఓటర్లను ఓటర్లను ప్రసన్నం చేసు కుంటారో వేచిచూడాల్సి ఉంది. మరో వైపు తేదేపాలోనూ దాదాపుగా అన్ని నియోజక వర్గాల్లోనూ పోటీ నెలకొంది. అభ్యర్థుల ఎంపికపై ఇప్పటికీ పూర్తి స్థాయిలో స్పష్టత రాలేదు. అయితే అధికార పార్టీలో గ్రూపులు, అధినేత నిర్ణయాలు తమకు సానుకూలంగా మారతాయనే ఆశాభావం వ్యక్తమవుతోంది. కుడి ఎడమైతే ఏమి జరుగుతుందో వేచి చూడాలి మరి.

అధికార పార్టీకి నిరసన సెగ

అధికార పార్టీకి నిరసన సెగ ఉధృతంగా మారింది. అంగన్‌వాడీలు, సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు సమ్మె బాట పట్టిన విషయం విధితమే. సుమారు 11 రోజులుగా వివిధ రూపాలలో నిర్వహిస్తున్న ఆందోళనకు విశేష మద్దతు లభిస్తోంది. మరోవైపు ఆశాల 36 గంటల దీక్షలు, ఫీల్డ్ అసిస్టెంట్ ఉద్యోగుల నిరసనలు, మెడికల్ రిప్రజెంటేటివ్స్,మిడ్ డే మీల్స్ కార్మికుల ఆందోళనలు సైతం మిన్నంటాయి. జనవరి 5న చేపట్టబోయే ఛలో విజయవాడ కార్యక్రమానికి మిడ్‌డే మీల్స్ కార్మికులు సన్నద్ధం అవుతున్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వం

గోదారి గలగలలు

తీసుకొచ్చిన భూహక్కు చట్టం 27/2023కు వ్యతిరేకంగా న్యాయవాదలు ఆందోళన బాట పట్టారు. ఈ చట్టం ఫలితంగా రాబోయే రోజులలో ఎదురయ్యే ఇబ్బదులను ప్రజలకు వివరిస్తున్నారు. వరుస పరిణామాల నేపథ్యంలో ప్రభుత్వం చర్చలు జరిపి ఎక్కడి కక్కడ పరిష్కరించాల్సిన బాధ్యతను విస్మరించి పూర్తి భిన్నంగా వ్యవహరించడం నిరంకుశ వైఖరిని దర్పణం పడుతోంది. అంగన్‌వాడీ కేంద్రాల తాళాలను బద్ధలు కొట్టి ఇప్పటికే స్వాధీనం చేసుకున్న విషయం విధితమే. కేంద్రాల నిర్వహణ చేయలేక సచివాలయ సిబ్బంది చేతులె త్తేస్తున్నా జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు విజి ట్ల పేరుతో మరింత ఒత్తిడి చేస్తున్నా రు.పాలకుల బెదిరింపులకు ఏ మాత్రం తలొగ్గ కుండా అంగన్‌వాడీలు సమ్మెను కొనసాగిస్తు న్నారు. అదే స్ఫూర్తితో సర్వశిక్ష అభియాన్ ప్రాజెక్టు ఉద్యోగులు జిల్లా విద్యాధికారి కార్యాల యాల ఎదుట ఆందోళనలు కొనసాగిస్తున్నారు.

యాత్రకు దక్కని ప్రజాదరణ

వైసిపి చేపట్టిన సామాజిక సాధికారత బస్సు యాత్రకు ఆశించిన స్థాయి లో ప్రజాదరణ దక్కటంలేదు. గడిచిన వారం లో మండపేట, దేవరపల్లిలో నిర్వహించిన సభలు వెలవెలబోవటం పరిస్థితిని దర్పణం పడుతుంది. గడిచిన నాలుగేళ్లలో ప్రజల సమస్యను పెడచెవిన పెట్టిన వైసిపి ప్రభుత్వ సంక్షేమం పేరుతో ప్రజలను మభ్యపెట్టేందుకు చేసిన ప్రయత్నాలు ఆశించిన స్థాయిలో ఫలితాలు రాబట్టలేదని ఆ పార్టీ నేతలకు సైతం స్పష్టం అవుతోంది. గతంలో ఇంటింటికీ పేరుతో చేపట్టిన యాత్రలోనే గమనించి నప్పటికీ తాజా యాత్రతో పూర్తి స్పష్టతకు వచ్చినట్లు తెలుస్తోంది. కేవలం ఒకరు ఇద్దరికి పదవులు కట్టబెట్టి సాధికారత పేరుతో ప్రచారం చేస్తే ప్రజలు కూడా నమ్మే పరిస్థితి లేదు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలో చించుకుని ప్రజల సమస్యలను తెలుసుకుని పరిష్కార దిశగా చిత్తశుద్ధితో వ్యవహరించాలి. లేని పక్షంలో రాబోయే ఎన్నికల్లో పరస్థితి తలకిందులవటం తప్పదనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేస్తున్న టాబ్‌లను నిడదవోలు ఎంఎల్‌ఎ జి.శ్రీనివాస్ నాయుడు మండలంలోని సత్యవాడ, వడ్లూరు పాఠశాలల్లో విద్యార్థులకు శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్.జగన్ పేద విద్యార్థులను గ్లోబల్ సిటిజన్లుగా తీర్చిదిద్దేలా, డిజిటల్ విధానం అందుబాటులోకి తెచ్చారన్నారు. డిజిటల్ విధానం ద్వారా పాఠ్యాశాలు సులభంగా అర్థమయ్యేలా, మెరుగైన చదువుల దిశగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో 8వ తరగతిలోకి అడుగుపెట్టిన ప్రతి విద్యార్థికి ఇకపై ఏటా బైజూస్ కంటెంట్‌తో కూడిన ఉచిత ట్యాబ్‌లు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలు ఎంఎల్‌ఎతో సెల్ఫీలు దిగుతూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సత్యవాడ, వడ్లూరు గ్రామల సర్పంచులు

ఎంఎల్‌ఎతో సెల్ఫీ దిగుతున్న విద్యార్థినులు

ఇందుకూరి దేవి భార్గవి, రఘుమండ తేజశ్రీ, నాయకులు, కార్యకర్తలు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండల మధ్యాహ్నం భోజన కార్మికులు యూనియన్ ఆధ్వర్యంలో పలు డిమాండ్లు చేస్తూ సమస్యలపై తహశీల్దార్‌కార్యాలయం వద్ద శనివారం ధర్నా చేశారు. కార్మికులకు మద్దతుగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టి. ఈశ్వరరావు పాల్గొని మాట్లాడారు. మధ్యాహ్న భోజన కార్మికులకు వేతనాలు పెంచాలని, ప్రభుత్వమే గ్యాస్ సరఫరా చేయాలని, మెనూ ఛార్జీలు పెంచాలని, బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ ఎస్.పోతురాజు కార్మికులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుబ్బలక్ష్మి, చంద్రావతి, నూకరత్నం, బుజ్జి, కృష్ణవేణి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

సృజనాత్మకతను పెంపొందించాలి

ప్రజాశక్తి - సీతానగరం

విద్యార్థులలో ఉన్న సృజనాత్మక సామర్థ్యాలను పెంపొందించే కార్యక్రమాలను ప్రోత్సహించాలని ఎంఇఒ కె.స్వామి నాయక్ అన్నారు. మండల విద్యా వనరుల కేంద్రంలో గోదావరి బాలోత్సవం బ్రోచర్‌ను శనివారం ఆయన ఆవిష్కరించారు. బాలోత్సవం కమిటీ జనవరి 27, 28 తేదీలలో నిర్వహించబోయే అకడమిక్, కల్చరల్ పోటీల్లో అన్ని యాజమాన్య విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులు పాల్గొనేలా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలన్నారు. ఈ పోటీలు రాజమహేంద్రవరంలోని ఎస్‌కెవిటి డిగ్రీ కాలేజీలో నిర్వహిస్తారని చెప్పారు. యుటిఎఫ్ మండల అధ్యక్షుడు జివిఎల్.సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి, ఆర్.పాపారావు, కోశాధికారి పి.సూరిబాబు, జిల్లా అడిట్ మెంబర్ ఎం.ప్రేమ్ కుమార్ పాల్గొన్నారు.

అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి -దేవరపల్లి

దేవరపల్లిలో రూ.20 లక్షల ఎంపీ నిధులతో బిసి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి గోపాలపురం ఎంఎల్‌ఎ తలారి వెంకట్రావు శనివారం శంకుస్థాపన చేశారు. గ్రామంలో నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలను పురస్కరించుకుని వన్ కే రన్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కెవికె.దుర్గారావు, ఎఎంసి చైర్మన్ జనార్ధనరావు, జెడ్‌పిటిసి స్వర్ణలత, గ్రామ సర్పంచ్ కడిమి వీర కుమారి, సొసైటీ చైర్మన్ కవల శ్రీనివాసు, తహశీల్దారు ఎం.రామకృష్ణ, ఎంపిడిఒ డిబిఆర్.కృష్ణంరాజు, ఎంఇఒ తిరుమల దాసు పాల్గొన్నారు.

యానాం వార్తలు

వదిలేసిన తుప్పలు

తొలగించారు.. వదిలేశారు..

ప్రజాశక్తి - యానాం

యానాం నల్లచెరువు తూము నుంచి భీమ్ నగర్ వరకు గల మంచి నీటి కాలవ వెంబడి గల తుప్పలను కొంతమేర పిడబ్ల్యూడి ఎన్ఎంఆర్‌లు తొలగించారు. అయితే తుప్పలు తొలగించి రోజులు గడుస్తున్నా నేటి వరకూ తీయకుండా గుట్టలు గుట్టలుగా అలా వదిలేశారు. దీంతో తొలగించిన తుప్పలు ఎండిపోయి చాలా వరకు ప్రక్కనే ఉన్న మంచినీటి కాలవలో పడిపోయాయి. తుప్పలతో మంచినీటిని అపరిశుభ్రం చేశారని అధికారులు నిర్వాకంపై ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అలా వదిలేసేదానికి తొలగించడం ఎందుకని స్థానికులు నిలదీస్తున్నారు. పిడబ్ల్యూడి అధికారులు పనులు పట్ల ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో ఈ ఉదంతం అర్థం అవుతుందని పలువురు పేర్కొన్నారు.

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

రీజెన్సీ స్కూల్లో ఘనంగా క్రిస్మస్

ప్రజాశక్తి - యానాం

స్థానిక మెట్టకూరు రీజెన్సీ పాఠశాలలో క్రిస్మస్ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులు జీసస్ క్రీస్తు గురించి ప్రసంగించారు. విద్యార్థులచే పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పాఠశాల హెచ్‌ఎం టివిఎస్-ఎస్‌వి.ప్రసాదరావు ఆధ్వర్యంలో ఎస్.భీమ్‌జ్యోతి, కె.శ్రీదేవి, బిందుమాధవి, బి.అశోక్ రెడ్డి, కె.క్రాంతికుమార్‌లు కేక్ కట్ చేసి విద్యార్థులకు అందించారు.

రోగులకు పౌష్టికాహారం అందజేత

గోకవరం : గోకవరం ప్రభుత్వాసుపత్రిలో పవర్ గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శనివారం 100 పౌష్టికాహార కిట్లను క్షయ రోగులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గోకవరం సిహెచ్‌సి, కొత్తపల్లి పిహెచ్‌సి వైద్యులు డాక్టర్ గంగాధర్, డాక్టర్ చైతన్యరోజా, డాక్టర్ భార్గవి, డాక్టర్ నిఖిత, డాక్టర్ కిరణ్ పాల్గొని రోగులకు ఆరోగ్య రక్షణకు తీసుకోవాల్సి జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు పవన్, రమణ, శీను, హెచ్.వి.రాజేశ్వరి పాల్గొన్నారు.

తంటికొండ ఆలయం వద్ద రద్దీ

గోకవరం : తంటికొండలోని శ్రీవెంకటేశ్వర స్వామి ఆలయానికి జనం పోటెత్తారు. ఉత్తర ద్వార దర్శనం కోసం బారులు తీరారు. కొండ పైభాగం నుంచి మెట్ల వరకూ క్యూ లైన్ పాటించారు. ఈ ఒక్క రోజు సుమారు 6 వేల మంది స్వామివారిని దర్శించుకున్నారు. వారందరికీ అన్నదానం నిర్వహించారు. రంగంపేట మండలం వెంకటాపురానికి చెందిన మంగిన వెంకట్రావు, వెంకటలక్ష్మి దంపతుల ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు.

క్రీడాకారుల ప్రోత్సాహానికి ఆడుదాం ఆంధ్రా

గ్రామీణ ప్రాంతంలో క్రీడాకారులను గుర్తించి వివిధ స్థాయిల్లో ప్రోత్సహించేందుకు ప్రభుత్వం చేపట్టిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పలువురు పిలుపు ఇచ్చారు. శనివారం పలుచోట్ల ర్యాలీలు నిర్వహించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

చాగల్లు తహశీల్దారు కె.రాజ్యలక్ష్మి, ఎంపిడిఒ పాతూరి నిర్మల కుమారి ఆధ్వర్యాన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చాగల్లు పంచాయతీ నుంచి మండల కార్యాలయం వరకూ 2కె రన్ నిర్వహించారు. ఈ రన్‌ను గ్రామ సర్పంచ్ ఉన్నమట్ల మనశ్శాంతి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు సచివాలయం సిబ్బంది మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు

పెరవలిలో..

గోకవరం ఎంపిపి సుంకర శ్రీవల్లి, జెడ్‌పిటిసి దాసరి శ్రీరంగ, ఎంపిడిఒ కె.పద్మజ్యోతి ఆధ్వర్యాన మండల పరిషత్ కార్యాలయం నుంచి పంచాయతీ వరకూ మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి శ్రీవల్లి మాట్లాడుతూ జనవరి 26వ తేదీ నుంచి ఫిబ్రవరి 9వ తేదీ వరకు గ్రామస్థాయిలో కబాడీ, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, ఖోఖో, క్రికెట్ ఆటలు నిర్వహిస్తామన్నారు. అనంతరం ఈ నెల 10 నుంచి గ్రామస్థాయిలో నెగ్గిన టీములకు మండల స్థాయిలో పోటీలు జరుగుతాయన్నారు. అనంతరం నియోజకవర్గం, జిల్లాస్థాయిల్లో పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అంజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు సుంకర వీరబాబు, దాసరి రమేష్, వైసిపి కన్వీనర్ పాటి రాంబాబు, మైనర్ బాబు, ఇఒపిఆర్‌డి రాజేశ్వరరావు పాల్గొన్నారు.

పెరవలి ఆడుదాం ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా 1కె రన్ కార్యక్రమాన్ని ఎంపిపి కె.సీతారాం ప్రసాద్ జెండా ఊపి ప్రారంభించారు. మండల పరిషత్ కార్యాలయం నుంచి సచివాలయం-1 వరకు రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కె.సీతారామ్ ప్రసాద్, ఎంపిడిఒ ఎస్.రమేష్, సర్పంచ్ గంగోలు సీతమ్మ, తహశీల్దారు టి.రాజేశ్వరి, డిప్యూటీ తహశీల్దారు కనకదుర్గ, కార్యదర్శి రఘుపతిరావు, ఎపిఎం నాగరాజు, పీడీ రమేష్, డ్వాక్రా సిబ్బంది, క్రీడాకారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

తాళ్లపూడి స్థానిక బస్టాండ్ సెంటర్ నుంచి 1కె రన్ నిర్వహించారు. ఈ ర్యాలీలో తహశీల్దారు రాధిక, ఎంపిడిఒ రమణ, తాళ్లపూడి గ్రామ కార్యదర్శి ఆశా అలేఖ్య, వైసిపి నాయకులు నక్కా చిట్టిబాబు, క్రీడా ఉపాధ్యాయులు, విద్యార్థులు వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

గోపాలపురం ఎంపిపి ఉండవల్లి సత్యనారాయణ అవగాహన ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సూపరింటెంట్ రాజ మనోహర్ సిబ్బంది పాల్గొన్నారు.

తాళ్లపూడిలో..

చాగల్లులో..

బైకుతో భావిని ఢీకొని ఒకరు మృతి

ప్రజాశక్తి - కాజులూరు

కాజులూరు గ్రామానికి చెందిన ఇద్దరు యువకులు కాకినాడ నుంచి స్వస్థలానికి వస్తూ ద్విచక్రవాహనం నుంచి ప్రమాదవశాత్తు బావిలో పడ్డారు. ఈ ప్రమాదంలో ఒకరు మృతి చెందగా, మరొకరిని స్థానికులు ప్రాణాలతో కాపాడారు. ఈ సంఘటనకు సంబంధించి వివరాలను ఎస్‌ఐ తులసిరామ్ వెల్లడించారు. కాజులూరు గ్రామానికి చెందిన కాకి వెంకటేశ్వరరావు(37) ఇతని స్నేహితుడు జక్కిలంక శ్రీను ఇద్దరు కాకినాడ నుంచి కాజులూరు వస్తుం డగా శనివారం తెల్లవారు జామున గొల్లపాలెం శివాలయం సమీపంలో గల బావిని మోటార్ సైకిల్‌ను బలంగా ఢీకొట్టి ఇద్దరు ఎగిరిపడి బావిలో పడ్డారు. ఈ ప్రమాదంలో కాకి వెంకటేశ్వరరావు ఊపిరాడక మృతి చెందగా, శ్రీనును స్థానికులు రక్షించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి - సీతానగరం

మండలంలోని రఘుదేవపురం గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి గాయలపాలయ్యాడు. ఆ ప్రమాదానికి సంబంధించి స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన మనెల్లి వెంకటరత్నం రాజమహేంద్రవరం నుంచి ద్విచక్ర వాహనంపై పురుషోత్తపట్నం వెళ్తుండగా రఘుదేవపురంలో పెందుర్తి నాగరత్నం ఇంటి నుంచి ఒక వ్యక్తి సైకిల్‌పై రావడంతో ఇద్దరూ ఢీకొట్టుకున్నారు. ఈ ప్రమాదంలో వెంకటరత్నం తలకు తీవ్ర గాయాలు కావడంతో రఘుదేవపురంలో రమానర్సింగ్ హోమ్‌లో ప్రథమ చికిత్స అనంతరం కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం నిమిత్తం రాజమహేంద్రవరంలోని ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. సైక్లిస్ట్‌కి గాయాలు కావడంతో రమా నర్సింగ్ హోంలో చికిత్స పొందుతున్నాడు.

కేక్ కట్ చేస్తున్న హెచ్‌ఎం దుర్గారావు

రాగోలపల్లి పాఠశాలలో క్రిస్మస్ సందడి

ప్రజాశక్తి-తాళ్లపూడి

రాగోలపల్లి ఎంపిపి పాఠశాలలో ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి సోమవారం క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు దున్నా దుర్గారావు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగను ఎందుకు ఏ విధంగా జరుపుకుంటారు దాని యొక్క ప్రత్యేకత విద్యార్థులకు వివరించారు. క్రిస్మస్ తాత వేషధారణలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు క్రిస్మస్ టోపీలు ధరించారు. పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యా పథకాలు అందరికీ అందాలి

ప్రజాశక్తి-తాళ్లపూడి

విద్యార్థుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని అందరూ ఉపయోగించుకోవాలని గజ్జరం గ్రామ సర్పంచ్ డాక్టర్ గండి రాంబాబు అన్నారు. గ్రామంలోని ఉన్నత పాఠశాలలో 8వ తరగతి విద్యార్థులకు శనివారం సర్పంచ్ రాంబాబు ట్యాబ్‌లు అందజేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో మార్పులు తేవాలని ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న విద్యా పరకాలరను వివరించారు. ఎంపిటిసి జి.చిన్నబ్బాయి, హెచ్‌ఎం జి.మోహన్ బాబు పాల్గొన్నారు.

విద్యార్థులకు పోటీలు

ప్రజాశక్తి-కడియం

జాతీయ వినియోగ దారుల హక్కుల దినోత్సవం సందర్భంగా కడియం ఉన్నత పాఠశాలలో శనివారం వ్యాసరచన, డ్రాయింగ్, వక్తత్వం పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల హెచ్‌ఎం టి.సత్యనారాయణ అధ్యక్షత వహించగా, తహశీల్దారు ఎం.సుజాత మాట్లాడారు. వినియోగదారులు కొన్న వస్తువులు నాణ్యత లోపం ఉన్నా, అధిక ధరలకు అమ్మినా న్యాయబద్ధంగా పోరాడే హక్కు ఉందన్నారు. అలాంటప్పుడు నష్టపరిహారం పొందే అవకాశం కూడా ఉందన్నారు. ఎంఎస్‌ఒ కెఎస్.ప్రభాకర్, ఆర్‌ఐ విఆర్‌ఒ మాట్లాడారు.

PUBLIC NOTICE

Known to all that applicant Kommu Raj Kumar, S/o. Kommu Joseph and Co-Applicant Kommu Abigail, W/o Kommu Raj Kumar have been sanctioned a Housing Loan by Repco Home Finance Ltd., for Purchase of House.

SCHEDULE : Formerly within the limits of East Godavari District, Presently within the limits of Kakinada District, Kakinada Rural Mandal, SRO-Kakinada, Turangi Village and Gram Panchayat, Old S.No.93/1, R.S.No.109/1 in an extent of Ac.0.93 3/4 cents of landed property is divided into fragmented site plot holdings, Plot No.9 in an extent of 283.55 Sq.yards = 237.08 Sq.mts., of site and RCC Roof Slab-bed Building therein bearing D.No.8-195, is bounded by the following boundaries and measurements as under:-

Boundaries: East: Ft.44.0 = 13.41 mts. Sites of Jatla Paparao, **West :** Ft.44.0 = 13.41 mts. Ft.20 Wide Road, **North:** Ft.58.0 = 17.67 mts. Ft.40 Wide Road, **South:** Ft.58.0 = 17.67 mts. Site in Plot No.10 sold by Dwarampudi Satyanarayana Reddy to others.

Within the above boundaries extent of 283.55 Sq.yards = 237.08 Sq.mts., of site and RCC Roof Slab-bed Building therein, with all common ways, water ways and with all easement rights attached thereto is in favor of Adapa Viswanath, duly rep. By his GPA holder , Adapa Vara Lakshmi proposed to sell the same to Kommu Raj Kumar and the same to mortgaged by Kommu Raj Kumar in favour of Repco Home Finance ltd., Kakinada Branch to avail Housing loan for Purchase of House of Rs.49,99,000/- anybody having interest or claims over the property shall intimate to us with in 7 days from the date of this publication inwriting.

Bhamidipati Venkata Rama Sarma, Advocate
Office : D No.25-4-50/1, Kommireddy Street,
Beside Temple Street, Kakinada - 533001.

YELESWARAM NAGAR PANCHAYAT

e-Procurement Notice

Online tenders are invited for ROC No. 154/2020/E1, Dt 23-12-2023 UPHC-1 works, Estimate amount of Rs. 16.45 Lakhs. Last date of receipt of tenders on or before Dt: 02-01-2024 up to 5.30 P.M. Further details can be seen at www.tender.apeprocurement.gov.in

Contact Number: 96520 65430, 96520 65431

Sd/- **COMMISSIONER**
YELESWARAM NAGAR PANCHAYAT

మహారాజశ్రీ 3వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు :: కాకినాడ

I.A.No.792/2022 in I.A.No.793/2022
O.S.No.201/2022

బిట్వీన్:
1) వాస్క రామారావు ప్రభాతం
2) వాస్క మాణిక్య కుమారి
...వాది /పిటీషనర్సు
మరియు
కారంచేటి శ్రీరామచంద్రమూర్తి & అదర్స్
...ప్రతివాదులు /రెస్పాండెంట్సు

టు: కారంచేటి విశ్వర్కచైనులు
తండ్రి: శ్రీరామచంద్రమూర్తి, డో.నెం. 3-142/13, మాధవపట్నం, సామర్లకోట మండలం, కాకినాడ జిల్లా.

పై నెంబరు దావాలో 2వ ప్రతివాది/రెస్పాండెంటు అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ మీరు తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. పిటీషనర్సు మీ తాలూకు దావా ఆస్థిని ఇతరులకు అమ్మకూడదు అని కోరుచూ I.A. No. 792/2022 ను మరియు మీలో 1వ ప్రతివాది, 2వ ప్రతివాది/రెస్పాండెంటు పేరున వ్రాసిన దస్తావేజు నెంబరు 2153/2022 ను పూర్తిగా రద్దుచేయమని మరియు I.A. No. 793/2022 పిటిషన్ ద్వారా ఇతర న్యాయబద్ధమైన ఇతర క్రెడిటర్స్ తరుపు రిప్రజెంట్‌గా పిటీషనరు గారిని అనుమతించమని పిటీషన్లు దాఖలు చేసియున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీహాజరు నిమిత్తం **ది.29-12-2023వ తేదీన వాయిదా వేసియున్నారు. మీరు ఆరోజు ఉదయం గం॥10:30 ని॥లకు మీరు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ వకీలు ద్వారా గాని హాజరయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను.** లేని ఎడల పై దావా మీ పరోక్షమున తీర్మానించబడును.

వేమన అశోక్‌కుమార్
నక్కా శ్రీనివాస్, అడ్వకేట్స్,
కాకినాడ. సెల్: 95537 27777